''కూటికోసం కోటి విద్యలు" భుక్తి, ముక్తి అన్నారు. అయితే మనిషి బతికేది తిండి కోసమేనా?

**జానకమ్మ వీధిగేటు వరకు రావడం, గేట్లో నిలబడి వీధి చివరివరకూ దృష్టి సారించి చూడడం అప్పటికి అరడజను సార్లకుపైనే అయింది.**

కూరగాయలకోసంమార్కెటుకు వెళ్ళిన రంగడు వస్తూవున్న జాడ కను చూపు మేరలో ఆవిడకు కన్పించలేదు.

సమయం పదకొండు గంటలు.

ఏండాకాలం కావడంవల్ల సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూవున్నాడు.

మధ్యాహ్నం పన్నెండు గంటల ట్రెయిన్‌లో వస్తూవున్న బంధువులకోసం తయారు కావలసిన వంటకాలు రంగడు కూరగాయలు తెస్తేగానీ పూర్తికావు.

గేటుదాటితే రంగడి ధ్యాస వెళ్ళిన పని మీద వుండదు. ఎన్టీఆర్ వాల్‌పోస్టర్ల కోసం వాడి చూపులు నాలుగువైపులా గాలిస్తాయి. పొరపాటున రంగడు వెళ్ళేదారిలో ఎన్టీఆర్ వాల్‌పోస్టర్ కన్పించిందంటే సర్వం మరిచి సర్వాంతర్యామి సాక్షాత్కారం లభించినంతగా తన్మయత్వం చెంది ఆ తన్మయత్వంలో గంటలు నిమిషాలుగా గడిపి వేస్తాడు.


రంగడిలోని యీ భక్తిభావాన్ని త్వరలోనే గ్రహించిన జానకమ్మ. అర్జెంటు పనులున్నప్పుడు "చూపులను గోడలవైపు మళ్ళించకురా రంగా! వెంటనే వెళ్ళి యిక్కడవున్నట్లుగా వచ్చేసెయ్. ఆలస్యం జరిగితే అబ్బాయిగారు వళ్ళు చీరేస్తారు. బుద్ధిగా మసులుకుంటే ఓ నాలుగేళ్ళు పోయాక ఆఫీసులో జవానుగా వేస్తారు. అప్పుడు తల్లిదండ్రులను దగ్గర పెట్టుకొని హాయిగా బ్రతకొచ్చు. ముందు బ్రతుకు ఆలోచించుకొని జాగ్రత్తగా పనులు నేర్చుకో." అనే హెచ్చరికలు చేసి మరీ పంపిస్తారు.

ఈ రోజు ఆ హెచ్చరికల లిస్టు చదివి మధ్యాహ్నం భోజనానికి బంధువులు వస్తూవున్నారని. నీవు వస్తేగాని వంట పూర్తి అవదని మరీమరీ చెప్పింది.

జానకమ్మ హితబోధనంతా బుద్ధిమంతుడిలా విని. "మీరంతగా చెప్పాలాండి అమ్మగారూ. చిటికెలో వచ్చెయ్యనూ" అంటూ ఉదయం తొమ్మిదింటికి వెళ్ళిన వాడు పదకొండు గంటలవుతున్నా తిరిగి రాలేదు.

జానకమ్మ మళ్ళీ వీధిగేటు వద్దకు వెళ్ళి రంగడు వచ్చే సూచన కన్పించక యింట్లోకి వస్తూ ప్రక్క ఇంటివైపు చూసింది.

ఆవిడ చూపు ప్రక్క యింట్లోకి ఇటుక రాళ్ళు మోసుకెళ్తూ వున్న కూలీవాడిపైన పడింది.




జానెడు నిక్కరు తప్ప శరీరం మీద ఏ ఆచ్ఛాదనా లేని వాడి శరీరం అస్థిపంజరంలా వుంది.

చాలీచాలని తిండితో బక్కచిక్కి నీరసించిన శరీరాన్ని కూలీ డబ్బులకోసం బుజ్జగించి ముందుకు నడిపిస్తున్నాడు.

జానకమ్మ కుడిచేయి చూపుడువ్రేలు అప్రయత్నంగా ముక్కుమీదకు వెళ్ళింది.

ఆవిడ అలాగే కొన్ని క్షణాలు నిలబడి. ఆ తర్వాత గబగబా యింట్లోకివెళ్ళి కోడలు గీతతో తిరిగి వచ్చింది.

కూలివాడివైపు చూపిస్తూ. "గుర్తుపట్టావా" అంది కోడలితో.

గీత కూలీవైపు చూసి. "సూరిగాడిలా వున్నాడు" అంది.

"సూరిగాడిలా వుండడమేమిటి? వాడు సూరిగాడే" అంది జానకమ్మ.

కోడలు అత్తగారితో ఏకీభవించింది.

సరిగ్గా ఆ సమయానికి కూరగాయల బుట్టతో సైకిల్ దిగాడు రంగడు.

కళ్ళ మీద పడ్తూవున్న జుట్టును ఒక చేత్తో సుతారంగా వెనక్కితోస్తూ ఎన్. టి. ఆర్. నడకతో యింట్లోకి వస్తూ వున్న రంగడిని చూడగానే జానకమ్మకు వళ్ళు మండింది.

'పొట్టకోస్తే అక్షరం ముక్కలేని ఈ వెధవకు కూడా మూరెడు జుట్టు కావాలి. గుండుచేయిస్తేగాని రోగం కుదరదు' అని అనుకుంటూ వంటగదిలోకి వచ్చి కూరగాయలను ముందు వేసుకొని కూర్చొని "రెండు ఫర్లాంగుల దూరంలో వున్న మార్కెటుకు సైకిల్ మీద వెళ్ళి రావడానికి రెండు గంటలు కావాలట్రా. అక్కడ నీవు పెత్తనాలు వెలగబెట్టి తీరిగ్గా వస్తే వంట ఎప్పుడౌతుందనుకున్నావ్? ఇంకాసేపట్లో బంధువులు వస్తారు. వాళ్ళు వచ్చే లోపల వంట అవుతుందా? మంచిగా చెప్తూవుంటే నీకు తలకెక్కడంలేదురా. యికనుంచైనా నీ స్థితి ఏమిటో గుర్తు పెట్టుకొని మసులుకుంటే తప్పా నీవు యీ యింట్లో వుండలేవు.

"జుట్టు పెంచి తెల్లబట్టలు వేసుకోగానే కాలేజి కుర్రాడిననుకుంటే. నిన్నెవరు భరి

# స్వేచ్ఛ

## మామిడి సత్యావతి

ఆరోజు రంగడి ప్రతిపనిలో తప్పులు దొర్లడం. జానకమ్మ తిట్టడం సాగిపో తూనే వుంది.

సాయంత్రం పని ముగించుకొని వీధి లోకి వచ్చి నిలబడ్డాడు రంగడు.

రంగడి చూపులు ప్రక్క ఇంట్లోకి ఇటుక




స్తారురా. ఈ ఇంట్లో నుంచి బయటికి తరిమితే, నెత్తిన తట్టేకదరా నీ బ్రతుక్కి. మన ప్రక్క ఇంట్లోకి ఇటుక రాళ్ళు మోస్తూవున్న కూలీ వెధవనోసారి చూడు. వాడు ఈ ఇంట్లో పని చేసేప్పుడు నీలాగే నిగనిగలాడుతూ గంటకోసారి ముఖాన్ని అద్దంలో చూసుకునేవాడు. కడుపు నిండా తిండి దొరికేసరికి అశలు అధికమై చెప్పాచెయ్యక ఓ అర్ధరాత్రి వాళ్ళ వూరు పారిపోయాడు. తినే అన్నంలో మట్టి పోసుకుని వెళ్ళిన వాడికి పుట్టగతులుంటాయట్రా. ఈ యింటో వున్నప్పుడు వాణ్ణి చూసి యిరుగూ పొరుగూ యేమనుకునేవారో తెలుసా. 'పీడిని నిలువునా కోస్తే ఓవైపు నెయ్యి, మరోవైపు నువ్వులనూనె వుంటుం ద'నేవారు. ఇప్పుడు వాడిని నిలువునా కోస్తే నెయ్యి. నువ్వులనూనె కాదురా ఒక్క రక్తపుచుక్క వుండదు." అంది జానకమ్మ కసిగా.

జానకమ్మ మాటలు వింటూవున్న రంగడి ముఖంలోకి రక్తం జర జర ప్రాకింది. ముఖం కందగడ్డలా అయింది. నోరు కదపలేదుగానీ. నోటి వరకు చాలా మాటలు వచ్చి ఆగిపోయివుంటాయని రంగడిని ఆ క్షణాన చూసిన గీత గ్రహించింది.

"వెధవకి గతిలేదుగానీ వళ్ళునిండా పొగరు మాత్రం వుంది" అని గీత మనస్సులో ఉడుక్కుంది.

రాళ్ళు మోస్తున్న సూరిమీద నిలిచాయి.

మధ్యాహ్నమే కూలీ డబ్బుల్లో నుండి రెండు రూపాయలు తీసుకొని రొట్టె కాఫీతో కడుపును చల్లబరిచిన సూరి ముఖంలో ఉదయాన కనిపించిన నీరసం లేదు.

సూర్యుడి నిష్క్రమణతో పరిసరాలు చల్లదనాన్ని నింపుకున్నాయి.

మెల్ల మెల్లగా కదిలివచ్చే చల్లగాలి శ్రమజీవులను లాలిస్తూ సేదతీరుస్తూవుంది.

మ్యాజిక్ బుక్ : అను మహా గారడిజాల రహస్యం. తంత్ర విద్యలు ఆశ్చర్యపడగల ఎన్నో ట్రిక్కులు వివరించబడినది నేర్చుకొనవచ్చును? పోస్టు ఖర్చుతో రూ. 5-50. కుట్టు పని స్వబోధిని : రకరకాల దుస్తులు స్వయంగా కత్తిరించి కుట్టు నేర్చుకొనవచ్చును చిత్రపటములతో పోస్టు ఖర్చులతో రూ. 7-50 వర్తక రహస్యములు : స్నో. సిరా దినుసులు. అగరవత్తులు. పళ్ళపొడి. హేరాయిలు. అత్తరుచేయు రహస్యాలు వున్నాయి పోస్టు ఖర్చుతో రూ. 8-00. కొక్కోకము : (బొమ్మలతో) రూ. 5-50.

SRI DEVI BOOK DEPOT (J)
No-12. Saravana Mudali Street
Madras-1.

1980లో మీ అదృష్టం



ఒక పోస్టు కార్డుపై మీకు బాగా ఇష్టమైన పువ్వు పేరు వ్రాసి పంపితే నేను రాబోయే పన్నెండు నెలల లోను మీ ఉద్యోగం. ఆరోగ్యం. ఐశ్వర్యం. వివాహం. భార్య. పిల్లలు. ప్రేమ కలాపాలు. లాటరీ. అన్ని ఒడిదుడుకులను గురించి సంవత్సర ఫలం వ్రాసి రు. 2-25 లకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టేజి అదనం. దుష్టగ్రహ దోషం తొలగించబడుతుంది. మీ కు పూర్తి సంతృప్తి.

SRI KRISHNA JYOTISH ASHRAM (AJW)
KARTARPUR-144801 (Pb)


డా॥ పి. వి. కె. రావ్. B. A..
వైద్యవిద్వాన్. వైద్యాచార్య. సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయనవసరంలేదు. హస్త ప్రయోగం. నరముల బలహీనత. శీఘ్ర స్ఖలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావ్స్ క్లినిక్
టి. బి. రోడ్. తెనాలి. ఫోన్ : 700. 1010.

SUVARNA




మరి కాసేపట్లో ఐదు రూపాయలతో స్వేచ్ఛగా తన ప్రపంచంలోకి వెళ్ళ వచ్చనే ఆనందం సూరి ముఖంలో స్పష్టంగా కన్పిస్తూ వుంది.

మేస్త్రీవచ్చి సూరిచేతికి ఐదు రూపాయలు. ఆడకూలి గంగి చేతికి నాలుగు రూపాయలు యిచ్చాడు.

గంగి తన కూలి డబ్బుల్ని జాగ్రత్తగా కొంగున ముడివేసుకుంది.

"నాలుగు రూపాయలూ ముడి వేస్తా వేమిటే సినిమాకు వెళ్ళవా?"

"రావు గోపాలరావు సినిమా యివ్వాల ఆఖరురోజు. మళ్ళీ యీ వూరు రావడానికి మరో సంవత్సరం పట్టొచ్చు. హైదరాబాదు అయితే ఫర్వాలేదు. ఉదయం ఆటలో చూడొచ్చు. ఈ వూర్లో వచ్చిన సినిమా చూడకుంటే యింకింతే సంగతులు. ఆ సినిమాను యిప్పటికి నాలుగుసార్లు చూసినా నాకు మళ్ళీ చూడాలని వుంది. రాత్రి రెండోఆటకు వెళ్తాను-నీవు కూడావచ్చెయ్-హాలు దగ్గర కలుసుకుంటాను" అన్నాడు సూరి.

"నీకేం ఎన్నిసార్లయినా చూస్తావ్. ఇంటి దగ్గర నిన్నుఅడిగేవాడా? పెట్టేవాడా? కూలీ డబ్బులు సరిగ్గా యివ్వకపోతే మా వదిన గుడిసెలోకి రానిస్తుందా?" గంగి కంఠంలో నిస్సహాయత. ముఖంలో దీనత్వం.

సూరి తన కూలి డబ్బుల్ని రెండుసార్లు లెక్కించి శేరు బియ్యానికి రెండు రూపాయలు, చిల్లర ఖర్చు రూపాయి. సినిమాకు ఒక రూపాయి అని నాలుగు రూపాయలను నిక్కరు జేబులోకి త్రోసి మిగిలిన రూపాయిని గంగి మీదకు విసిరివేస్తూ "కూలీ డబ్బుల్లోది కాకుంటే నిన్ను సినిమాకు పంపడానికి మీ వదినకు అభ్యంతరం వుండదు కదే" అన్నాడు.

గంగి చిన్నగా నవ్వింది. దాని నవ్వు ముఖమంతా ప్రాకి ముఖం ముదబంతి పూవులా అయింది.

రంగడు ఆ దృశ్యాన్ని కళ్ళార్పకుండా కళ్ళనిండుగా చూశాడు.

ఆకాశంపై వెలసిన హరివిల్లును చూసి తన వూహా చిత్రానికి ఆ రంగులు అద్దుతూ తన్నుతాను మరిచిన చిత్రకారుడి స్థితిలో రంగడు వుండిపోయాడు.

సూరి గంగిమీదకు రూపాయి విసిరిన సన్నివేశం ఎంతో మనోజ్ఞంగా మర[illegible]రానిదిగా రంగడి మస్తిష్కంలో సిరపడింది.

తెలవారింది.

పాలమనిషి పిలుపుతో లేచిన జానకమ్మ మంచంలో నుండి లేవకుండానే "ఒరే[illegible] రంగా తెల్లవారిందిరా. పాలమనిషి వచ్చి పిలుస్తూ వున్నా నీకు మెలకువ రావడం లేదట్రా" అంటూ రంగడికి సుప్రభాతం పల్కింది.

జానకమ్మ మేల్కొలుపుకు రంగడు లేవలేదు.

జానకమ్మ విసుక్కుంటూ లేచి వచ్చి రంగడు పడుకొని వుండే అరుగువైపు చూసింది.

అరుగు ఖాళీగా వుంది.

ఎక్కడికెళ్ళివుంటాడా అని అనుకుంటూనే కోడల్ని లేపి యింట్లో వస్తువులన్నీ సరిగ్గా వుందీలేందీ చూడమంది.

అత్తా కోడళ్ళిద్దరూ అన్ని గదులను

పరీక్షించి ఎక్కడి సామాన్లు అక్కడే వున్నాయని తృప్తిపడ్డారు.

ఆరోజు గడిచింది.

రంగడు లేక పనిభారం అధికమై అత్తా కోడళ్ళిద్దరూ అలసిపోయారు.

ఆ రాత్రి జానకమ్మ తొమ్మిది గంటల లోపలే పడక చేరుకుంది.

శ్రమపడిన శరీరం నిద్రని ఆహ్వానిస్తూ వుంది.

నిద్రలోకి జారుతూ మరునాటి పని తలుచుకొని వులిక్కిపడి 'ఈ వెధవా వెళ్ళి పోయినట్లే. కడుపునిండా తిండి, వంటి నిండా బట్టలు దొరికినా ఈ వెధవలు కుదురుగా వుండరేమిటి? అర్ధాకలితో చాలీచాలని బట్టల్తో




# హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...

అమిత తెల్లగా, కనువిందుగా.

మీ బాబు బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికుడా? ఆ మురికి వదలగొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్.

హై పవర్ సర్ఫ్‌లో ఉంది అతి శక్తివంతమైన ఫార్ములా. దానిలోని హెచ్చు ఉతికే శక్తి మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. సర్ఫ్, రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతి ఇస్తుంది హై పవర్ సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడటంలో మరి ఆశ్చర్యం ఏముంది గనక?




**ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.**

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SU. 220-203 TL

# మొండి చెట్టు

ఇప్పటికీ బ్రతికే వుంది యింకా యీ చెట్టు
నన్ను చూసి గుడ్లెర్ర జేస్తున్నట్లు
ఎర్ర ఎర్రటి పూలు ఏటేటా పుష్కలంగా పూస్తూ—
చిన్నప్పుడు బిళ్ళంగోడి కర్రలకోసం
కొమ్మలు విరిచినప్పట్నుంచీ కోపంగానే వుంది నామీద

నాకేమో చెట్లంటే చెడ్డ చిరాకు
పక్షపాత విమర్శకుల్లాంటి పక్షుల్తో షరీకై
తొడుక్కున్న యిస్త్రీ మడతలమీద రెట్టలు వేయిస్తాయని
చీకటి రాత్రి జడలు విరబోసుక్కూచునేది ఈ చెట్టుమీదే
దడిపించడానికి అమ్మ చెప్పిన దయ్యం దాక్కున్నది ఈ చెట్టుమీదే

ఏం చూసుకుని గర్వమ్రా దీనికి
కండ్లు నెత్తికి వచ్చినట్లు ఎప్పుడూ పైకే చూస్తుంది!
వాస్తవాలు పట్టించుకోని ఊహల ఉయ్యాల కవుల్లా
నేల మీదకాలు నిలవదా దీనికి?

ఆ చేతులు చాచి గాలినో వెలుగునో అడుక్కుతినే కంటే
మాట మాత్రం నన్నడిగితే నీళ్ళు పొయ్యనా, ఎరువు వెయ్యనా!
మొక్కయినప్పుడు నేం జేసిన సేవంతా
మానై మరిచిపోయింది.
అందుకే చూడు దాని మొదల్లో అంతగా చెదలు పట్టింది.

చావనీ నా కెందుకు
ఆత్మాభిమానమూ, కృతజ్ఞతా లేని ఆ మొండి చెట్టుతో

—కుందుర్తి

గుడిసెల్లో క్రమ గ్గిపో వ డా ని కై నా వాడు బాగుచేయలేడు. కమ్యూనిస్టువాడు సిద్ధపడ్డారుగానీ ఒకఇంట్లో కుదురుగా బాగుచేయలేడు. ఇలా అంటే రాఘవకు పడివుండరు. ఈ అలగా జాతిని కాంగ్రెసు ఎంత కోపం? వీళ్ళు బాగుపడేరోజు


# తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



ఈ వైద్యంకోసంమందునుఎవరైనాచేయవచ్చునువిశ్వసనీయమైనఫలితాన్నిచూచిమొదలిట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)


వస్తాంది. త్వరలోనే వస్తుందంటాడు. వీడి పద్ధతి చూస్తూవుంటే ఏదో ఒక రోజున నక్సలైటుగా మారేలాగే వున్నాడు..! చెప్తే వినడని తెలుసుకున్నాకేగదా వీడి విషయం పెద్దబ్బాయి పట్టించుకోవడం మానేసింది" అని చిన్న కొడుకు గురించి బాధపడ్తూ నిద్రలోకి జారుకుంది.

ఉదయం నుండి తల్లి గొణుగుడు వింటూ వున్న రాఘవ "వీళ్ళకు చెప్పినా అర్థంకాదు. పనివాడు ఒక మనిషనే భావం వీళ్ళల్లో లేదు.

"ఉదయం ఐదు గంటలనుంచి రాత్రి పదకొండు గంటలవరకూ గానుగెద్దులా వెట్టిచాకిరి చేసే పనివాడి శరీరం రోజుకో గంటయినా విశ్రాంతి కోరుతుందనీ ఆ ఒక్కగంటా శ్రమను మరిచి తనదనే జీవితంలో స్వేచ్ఛగా విహరిస్తుందనీ అది ప్రతీ మనిషికి అవసరం అనీ వీళ్ళు ఎందుకు గ్రహించరు?

"ఈ ఇంటి పనివాడికి (యీ ఇల్లేకాదు ప్రతి ఇంటా ఇదే తంతు) నిద్రపోయే ఆరు గంటలు కూడా వాడి స్వంతంకావు. అర్థరాత్రి పూట ఎవ్వరికి ఏ అవసరం పడినా నైట్ డ్యూటీ సిస్టర్‌లా హాజరవ్వాలి. వారానికి రెండు సార్లు కూరగాయల కంటూ మార్కెట్‌కు వెళ్ళినప్పుడు మాత్రమే వాడి పైన ఎవ్వరి అజమాయిషీ వుండనిది. అందుచేతనే రంగడు మార్కెటుకు వెళ్ళినప్పుడల్లా కొంత సమయాన్ని తన స్వంతం చేసుకుంటాడు.

•తినడానికి తిండి కట్టుకోవడానికిబట్టలు లభించినా తనకు లభించనిది మరొకటి వుందని. అది అన్నిటికన్నా ముఖ్యమైందనీ తెలుసుకున్న రంగడు పారిపోయాడు. తనకు కావల్సినదాన్ని ప్రాధేయపడి పొందలేడు. పోరాడి పొందలేడు.

•ఈ సమాజానికి ఎదురుతిరిగి రంగడు ఒక్కడు పోరాడలేడు. పోరాటానికి సిద్ధమైతే సమాజపు కబంధ హస్తాలలో నలిగి నశిస్తాడు. కాని యీ దేశంలో గజానికొక రంగడు వున్నాడు. వీళ్ళంతా ఏకమై పోరాటాన్ని సాగిస్తే యిప్పటిలా అప్పుడు దేశంనిండా శవచ్ఛవాలు కన్పించవు. జీవంతో ఉట్టిపడే చైతన్యవంతులు కన్పిస్తారు.

•అప్పుడు మాత్రమే ఇది ఒక దేశంగా, యీ దేశంలోని ప్రజలు మనుష్యులుగా గుర్తింపబడతారు. మనగలుగుతారు.' అనుకున్నాడు జానకమ్మ చిన్నకొడుకు రాఘవ.